క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీలో చేరిక



చిట్యాల: బొందయ్యకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల : మండలంలోని సుంకెనపల్లి తాజా మాజీ సర్పంచ్ కక్కిరేణి బొందయ్య తన అనుచరులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఆయనకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకోసం కృషి చేయాలని చెప్పారు. ఆయనతో పాటు యాదయ్య, మత్స్యగిరి పార్టీలో చేరారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి గార్లపాటి చంద్రశేఖర్, ఆవుల యాదయ్య, ఆవుల సైదులు, ఐలయ్య, మత్స్యగిరి, లింగస్వామి, సురేష్, నర్సింహ, మల్లయ్య పాల్గొన్నారు.

నిత్యసాధనతోనే లక్ష్యం సాధించవచ్చు



ఫుట్‌బాల్ క్రీడాకారులతో భిక్షంగౌడ్

నల్లగొండ టూటౌన్: క్రీడాకారులు నిత్యసాధనతోనే అనుకున్న లక్ష్యానికి చేరుకోవచ్చని పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన చత్రపతి శివాజీ ఫుట్‌బాల్ లీగ్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకులు బొమ్మ పాల గిరిబాబు, కోచ్ మద్దు కర్ణాకర్, వెంకట సాయి, యశ్వంత్, శివదాసు పాల్గొన్నారు.

ఉత్తమ సేవకుడికి సన్మానం



మల్లేష్‌ను సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు

చిట్యాల : చిట్యాల పట్టణకేంద్రంలో 2005–06 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. కరోనా సమయంలో ప్రజలకు ఉత్తమసేవలు అందించిన బాల్య స్నేహితుడు మల్లేష్‌ను తోటి విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిట్ట భిక్షం, ఎస్కే షరీఫ్, ఎస్‌కే అక్రం, మేడి పరమేష్, బెల్లం శ్రావణ్, నూతి అశోక్, అలకుంట్ల స్వామి, మేడి లింగస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నర్సింహగౌడ్



చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా బత్తుల నర్సింహగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాచకొండ కిష్టయ్య, కోయగూరి నర్సింహ, భీమిడి చిన్నవెంకట్‌రెడ్డి, బుస్సు భిక్షపతి, వరప్రసాద్, మహ్మద్ వాజిద్, నమ్ముల అనిల్, బొడిగె రవీందర్, వలిగొండ సురేష్, బుస్సు లింగస్వామి పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డులో బీజేపీ ఇంటింటి ప్రచారం



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్: బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ నల్లగొండ పట్టణంలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డులో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శివశంకర్, ఉదయ్ కుమార్, శ్రీకాంత్, సురేష్ కుమార్, సాయిరాం, రాకేష్ పాల్గొన్నారు.

తాటిచెట్లపై పిడుగులు



తాటిచెట్టుపై ఎగిసి పడుతున్న మంటలు

కట్టంగూర్ : మండలంలో ఆదివారం ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. ముత్యాలమ్మగూడెం గ్రామ శివారులో, చెరువు కట్టపై ఉన్న తాటిచెట్లపై పిడుగులు పడ్డాయి. దీంతో ఆయా తాటిచెట్లపై మంటలు వచ్చి కాలిపోయాయి. తొలకరి జల్లులు కురవటంతో ప్రజలు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందారు.

పచ్చదనమే లక్ష్యంగా..

- పల్లెల్లో మొక్కల పెంపకానికి ప్రణాళికలు
- మండల వ్యాప్తంగా ఈ ఏడాది 1.21లక్షలు నాటాలని నిర్ణయం
- ప్రతీ గ్రామ పంచాయతీలో 5,500, మేజర్ పంచాయతీలో 10వేల చొప్పున..



కట్టంగూర్ నర్సరీలో పెంచుతున్న మొక్కలు

కట్టంగూర్ : పల్లెల్లో పచ్చదనమే లక్ష్యంగా హరిత హారం కార్యక్రమం యాథావిధిగా కొనసాగుతుంది. గత సంవత్సరం 2.20లక్షల మొక్కల పెంపకం ఉండగా ఈ సంవత్సరం 1.21 లక్షల మొక్కలను నర్సరీల్లో పెంచుతున్నారు. దీంతో మండల వ్యాప్తంగా ఉన్న నర్సరీల్లో లక్ష మొక్కల పెంపకం తగ్గిపోయింది. గత సంవత్సరం ప్రతి జీపీలో సరాసరిగా 10వేల మొక్కలు పెంచగా ప్రస్తుతం 5,500 మొక్కలకు తగ్గించారు.మేజర్ గ్రామ పంచాయితీ కట్టంగూర్, అయిటిపాముల గ్రామాల్లో 10వేల మొక్కలను, ఈదులూరు గ్రామంలో 7 వేల మొక్కలను, మిగతా గ్రామపంచాయతీల్లో 5,500 చొప్పున మొక్కలను పెంచుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గల నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది వేగవంతం చేశారు. హరిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంతో ఇప్పటికే పల్లె ప్రకృతి వనాలు, హైవేకు ఇరువైపులా నాటిన మొక్కలతో పచ్చదనం సంతరించుకుంది. పల్లెల్లో పచ్చదనం మరింత పెంచేందుకు నర్సరీల్లో మొక్కలను పెంచేందుకు గ్రామ పంచాయతీ అధికారులు ముమ్మరంగా పనులు చేయిస్తున్నారు. పదో విడతలో భాగంగా విరివిరిగా మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మండలంలో జూన్ మొదటి వారం నాటికి 1.21 లక్షల మొక్కలను పెంచేందుకు ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

గ్రామ పంచాయతీల వారీగా..

మండలంలోని మొత్తం 22 గ్రామ పంచాయతీల్లో అధికారులు నర్సరీలను ఏర్పాటు చేశారు. ప్రతి జీపీలో సరాసరిగా 5,500 చొప్పున మొక్కలు పెంచేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆయా నర్సరీల్లో పలు రకాల పండ్ల మొక్కలు, ఉసిరి, జామ, బొప్పాయి, తులసి, దానిమ్మ, సీతాఫలం, కానుగు, మునగ మొక్కలను పెంచుతున్నారు. వారం రోజులుగా మండలంలో ఎండ తీవ్రత పెరగటంతో మొక్కలు వాడు పడుతున్నాయి. దీంతో అధిక ఉష్ణోగ్రతల నుంచి మొక్కలను కాపాడేందుకు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. అధికారులు మొక్కలు రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నా అధిక ఉష్ణోగ్రతతో ఈ సారి 20 నుంచి 30 శాతం మొక్కలు చనిపోయే పరిస్థితి నెలకొంది.

ఎండ నుంచి ఉపశమనం పొందుతున్న వాహనదారులు

హరితహారం కార్యక్రమంలో భాగంగా గత రాష్ట్ర ప్రభుత్వం హైవే పక్కన నాటిన చెట్లు ఇప్పటికే ఏపుగా పెరిగాయి. దీంతో ఎండ తీవ్రత పెరగటంతో హైవేకు ఇరువైపులా నాటిన మొక్కలు వాహనదారులు, బాటసారులు, రైతులలకు ఈ చెట్లు ఎంతో ఉపయోగకరంగా మారాయి. మధ్యాహ్న సమయంలో కొంతసేపు చెట్ల నీడలో సేదదీరి ఉపశమనం పొందుతున్నారు.

జూన్ మొదటి వారం నాటికి మొక్కలు సిద్ధం



జాతీయ ఉపాధిహామీ పథకం కింద మండలంలోని 22 గ్రామపంచాయతీల్లోని నర్సరీల్లో మొక్కల పెంపకం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలంలో 1.21 లక్షల మొక్కలు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. నర్సరీలో పనులు చేసే వారికి మొక్కలను ఎండ తీవ్రత నుంచి కాపాడేందుకు సలహాలు, సూచనలు ఇస్తున్నాం. జూన్ మొదటి వారం నాటికి నాటేందుకు మొక్కలు సిద్ధంగా ఉంటాయి.

– కడియం రాంమోహన్, ఏపీఓ కట్టంగూర్

ఉపాధి క్షేత్రాలు.. ప్రచార వేదికలు



కేతేపల్లిలో చెరువు వద్ద కూలీలను కలసి ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ నాయకులు(ఫైల్)

కేతేపల్లి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రచార వ్యూహాలు కొంత పుంతలు తొక్కుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ పనులు జోరుగా సాగుతుండటం, కూలీలు అధిక సంఖ్యలో హాజరవుతుండటంతో ఉపాధి క్షేత్రాలను రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచార వేదికలుగా ఎంచుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులకు మద్దతుగా ఆయా పార్టీల నాయకులు ఉపాధిహామీ పనులు జరిగే చోట ప్రచారం నిర్వహిస్తూ కూలీల ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రచారానికి మరో వారం రోజులు మాత్రమే గడువు ఉండటంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీ పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రతి గ్రామంలో రోజుకు 200 నుంచి 250 వరకు కూలీలు పనులకు హాజరవుతున్నారు. పెద్ద గ్రామ పంచాయతీల్లో కూలీల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఉదయం పూటనే ప్రచారానికి అనువైన సమయం కావటంతో కూలీలు ఉపాధి పనులు చేసే ప్రాంతానికి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

ఖర్చు లేకుండా..

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి ప్రతి గ్రామానికి వెళ్లి ఓటర్లను కలిసే పరిస్థితి ఉండదు. వారికి మద్దతుగా స్థానికంగా ఉన్న ఆయా పార్టీల నాయకులే ప్రచారం నిర్వహించాల్సి ఉంటుంది. ఎన్నికల ప్రచారం నిర్వహించాలంటే జన సమీకరణకు ఎక్కువగానే ఖర్చు చేయాల్సి ఉంటుంది. రాజకీయపార్టీల ప్రచారానికి వచ్చే వారికి రూ.200 నుంచి రూ.300 వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఉపాధిహామీ పనులు జరిగే చోట జనం ఎక్కువగా ఉంటుండటంతో తమ ప్రచారం ఎలాంటి ఖర్చు లేకుండా సాగుతుందని రాజకీయ పార్టీల నాయకులు భావిస్తున్నారు. కొన్ని చోట్ల మాత్రం ప్రచారం పాల్గొన ప్రధాన పార్టీల నాయకులు, కార్యకర్తలకు టీ, టిఫిన్‌లతో సరిపెడుతున్నారు.

విరాళాలు అందజేత

నకిరేకల్ : నకిరేకల్ మండలం తాటికల్‌లోని లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వద్ధాశ్రమానికి పలువురు దాతలు ఆదివారం విరాళాలు అందజేశారు. బిచేనిపల్లి ప్రకాష్‌రావు, ఆండం వెంకటేశ్వర్లు, నెమరుగొమ్ముల రాంమోహన్‌రావు, పోలవరపు రామకృష్ణ, గుండ్లపల్లి నారయణలు రూ.5 వేల చొప్పున విరాళాలు అందజేశారు.

సేవ చేసే వారికి ఓటేయండి

- స్వతంత్ర అభ్యర్థి చొల్లేటి ప్రభాకర్



నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులో ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ప్రభాకర్

నల్లగొండ టౌన్ : నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే అభ్యర్థులను గుర్తించి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయాలని స్వతంత్ర అభ్యర్థి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. ఆయన ఆదివారం హైదరాబాద్ రోడ్డులో ఎన్నికల ప్రచారం చేసిన సందర్భంగా మాట్లాడారు. ఓటుకు, మద్యానికి అమ్ముడుపోకుండా ప్రజాస్వామ్య బద్ధంగా సరైన అభ్యర్థులను గుర్తించి ఓట్లేయాలని అన్నారు. తనను ఆశీర్వదించి గెలిపిస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రతి వార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు పరిరక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఉచితంగా గ్రూప్ పరీక్షలకు శిక్షణ ఏర్పాటు చేస్తామని యువతకు చేయూత నందిస్తామన్నారు.

గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి



ఎన్జీ కాలేజీలో ప్రచారం చేస్తున్న కృష్ణారెడ్డి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ ఎంపీగా తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని నల్లగొండ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో వాకర్స్‌ను కలిసి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను నమ్మవద్దని, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేశారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బోనగిరి దేవేందర్ ,లొడంగి గోవర్ధన్, మెరుగు గోపి, రావుల శ్రీనివాస రెడ్డి,వీరాచారి, మాతంగి అమర్, గంజి రాజేందర్, దొడ్డి రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కంచర్లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి ఆదివారం పట్టణంలోని వీటీ కాలనీలో వివిధ అపార్టుమెంట్లలో తిరిగి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మెరుగు గోపి, రావుల శ్రీనివాస్ రెడ్డి, దేశిడి శ్రీలత, రావుల రేణుక, కంచర్ల విజయ, సిరికొండ మాధవి, కుంభం రాధిక తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి



కట్టంగూర్ : ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



శాలిగౌరారం : గురుజాలలో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

కట్టంగూర్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో ఆయన ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, మాజీ సర్పంచ్ పసుల సైదులు, దాసరి సంజయ్, పోగుల నర్సింహ, రేకల భిక్షం, గుండగోని రాములు, కన్నయ్య, షేక్ జానీపాష తదితరులు ఉన్నారు.

ఇంటింటి ప్రచారం

శాలిగౌరారం: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరుతూ ఆపార్టీ మండల కమిటీ అధ్యర్యంలో ఆదివారం తుడిమిడి, గురుజాల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, మండల సీనియర్ నాయకులు కట్ట వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాసులు, మామిడి సర్వయ్య, రమేశ్, ఆలకుంట్ల వెంకన్న, పనికెర కమలాకర్, చలకాని కొమరయ్య పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్‌లో చేరిక



ఐలయ్యను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు: టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు ఆదివారం భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావుతో పాటు మరో 50 మంది టీడీపీ కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో పాత్ర ఉండాలనే ఉద్దేశంతో టీడీపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మర్రిగూడ మండల పరిధిలోని దామెరభీమనపల్లి గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో సమ్మేళనమైన 2006- 07 విద్యా సంవత్సర విద్యార్థులు

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య అన్నారు. ఆదివారం అన్నెపర్తి, ముషంపల్లి, వెలుగుపల్లి, దండంపల్లి ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాసనసభ ఎన్నికల్లో మంత్రి కోమటిరెడ్డి గెలిపించిన విధంగానే కుందూరు రఘువీర్ రెడ్డిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తప్పకుండా ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బీరం స్వాతి కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు సైదులు, వెంకటరెడ్డి, జక్కల దశరథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చింతా యాదగిరి, వెంకన్న ,పేర్ల ఈశ్వర్ పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

నల్లగొండ : నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ నల్లగొండ పట్టణంలోని 30వ వార్డులో కౌన్సిలర్ మారగోని నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, నేలపట్ల రమేష్, షేక్ మీ, బాబా, కాసాని నరేష్, ఆకుల ఉపేందర్, సయ్యద్ జాఫర్, జహంగీర్ ,మాధగోని రాజు ,ఖలీల్ పాల్గొన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం

మునుగోడు: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధి కారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి ముదిరాజ్ అన్నారు. ఆది వారం మండలంలోని చొల్లేడు, కలవ్యకుంట్ల, చల్మెడ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డికి ఓట్లువేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, భీమనపల్లి సైదులు, పోలగోని సత్యం గౌడ్, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, బూడిద లింగయ్య యాదవ్, అనంత లింగస్వామి, జనిగల సైదులు పాల్గొన్నారు.

నామాపురంలో..

చండూరు : భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చండూరు మండలంలో...

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని మండలం పరిధిలోని పుల్లెంల గ్రామంలో పార్టీ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో వడ్లగాని చంద్రశేఖర్ ,వడ్డగాని రాఘవేందర్, మందడి శంకర్ రెడ్డి, సీత యాదయ్య, సీత నర్సింహ ఉన్నారు.

గట్టుప్పల్ మండల కేంద్రంలో ...

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గట్టుప్పల్ మండల కేంద్రంలో గడపగడపకు ప్రచారం చేశారు. కార్యక్రమంలో భూత్ ఇంచార్జి మోదుగు నాగిరెడ్డి, అంజనేయులు, నామని బుచ్చయ్య, జగన్నాథం పాల్గొన్నారు.

చామల గెలుపుతోనే భువనగిరి అభివృద్ధి

మర్రిగూడ : చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుతోనే భువనగిరి అభివృద్ధి చెందుతుందని మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పగడాల యాదయ్య, పల్లె గిరి, చంద్రయ్య, శేఖర్ పాల్గొన్నారు.



చొల్లేడులో ప్రచారం చేస్తున్న నాయకులు



నల్లగొండలో ప్రచారం చేస్తున్న మారగోని నవీన్

కనులపండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

శాలిగౌరారం: మండలంలోని మాధారంకలాన్ గ్రామంలో గల శ్రీదేవిభూదేవిశ్రీవేంకటేశ్వర సమేత దేవాలయం వద్ద వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఆదివారం కనులపండువగా జరిగింది. స్వామివారి కల్యాణోత్సవంలో భక్తులు తలంబ్రాలు, నూతన పట్టువస్త్రాలను కానుకగా సమర్పించుకున్నారు. . స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు ఏలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా సుమారు 3 వేల మందికి అన్నదానం చేశారు.

ఎమ్మెల్యేల ప్రత్యేక పూజలు

శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు తమవంతు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ నోముల జనార్దన్, మాజీ సర్పంచ్ జేరిపోతుల మంజులచంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.





ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్

సీపీఎం ఆధ్వర్యంలో ప్రచారం



నకిరేకల్ : ఇస్లాంపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న సీపీఎం నాయకులు

నకిరేకల్ : నకిరేకల్ మండలం ఇస్లాంపూర్ గ్రామంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆదివారం సీపీఎం మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కందాల ప్రమీల, రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, నాయకులు పుట్ట ముత్తి రాములు, వంటిపాక కృష్ణ ,సాకుంట్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మృతుడికి నివాళి

నకిరేకల్ : నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన పైళ్ల ఎర్ర లింగయ్య దశ దిన కర్మలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. లింగయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగధర్‌రావు తదితరులు ఉన్నారు.

దేశాభివృద్ధిలో విద్యార్థులు, యువత కీలకం

త్రిపురారం : దేశాభివృద్ధికి విద్యార్థులు, యువతే కీలకమని ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సుమాళిని, డాక్టర్ మీనా, డాక్టర్ ప్రశాంత్ అన్నారు. ఆదివారం మండలంలోని సత్యనారాయణపురంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యార్థులు నిర్వహిసున్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా వయ్యారిభామ కలుపు మొక్కల వల్ల గ్రామంలో వ్యవసాయ పంటల్లో కలిగే నష్టాలు, నివారణ చర్యలపై రైతుల అవగాహన కల్పించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో వయ్యారిభామ కలుపు మొక్కలను గుర్తించి రైతులతో కలిసి తొలగించారు. అనంతరం త్రిపురారం ఎస్ఐ వీర శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం కంపాసాగర్ హెడ్ డాక్టర్ లింగయ్య, కేవీకే సేద్యపు విభాగం శాస్త్రవేత్త డాక్టర్ చంద్ర శేఖర్, డాక్టర్ రంజిత పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

మర్రిగూడ: మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన దాసరి నరిసంహ అనుమతులు లేకుండా విక్రయిస్తున్న మద్యం బాటిళ్లను ఆదివారం పోలీసులు సీజ్ చేశారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రంగారెడ్డి తెలిపారు.



పట్టుబడిన మద్యాన్ని చూపుతున్న ఎస్ఐ

అంజిరెడ్డి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



నివాళులర్పిస్తున్న జూలకంటి రంగారెడ్డి తదితరులు

రామగిరి(నల్లగొండ): పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేసిన నన్నూరి అంజిరెడ్డి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తిప్పర్తి మండలం అంతయ్యగూడెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు నన్నూరి అంజిరెడ్డి శనివారం రాత్రి అనారోగ్యంతో మరణించావారం అంజిరెడ్డి పార్థివదేహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతిమయాత్ర అనంతరం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి అంజిరెడ్డి పార్థివదేహాన్ని అప్పగించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి మన్నెం భిక్షం అధ్యక్షతన జరిగిన సంతాప సభలో నన్నూరి వెంకటరమణారెడ్డి మందడి సువర్ణ తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య డబ్బికార్ మల్లేష్, మల్లు నాగార్జున రెడ్డి, చినపాక లక్ష్మీనారాయ, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ సైదిరెడ్డి, పాశం రాంరెడ్డి సంపత్ రెడ్డి, సిరిగిరి పద్మ పాల్గొన్నారు.